తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

www.siddipetpower.com

శనివారం 01-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 42 వెల : 06 రూ

# తస్మాత్ జాగ్రత్త, చికెన్ తినవద్దు

- చికెన్ తో కాస్త జాగ్రత్త.. ఫారం కోళ్ళలో డేంజర్ వైరస్

- తన సొంత స్వలాభం కోసం కొంతమంది చికెన్ వ్యాపారులు జిల్లాలో ఫ్రీ క్యాంపులు పెడుతున్నారు



సిద్ధిపేట పవర్ దినపత్రిక: చికెన్ ప్రియులకు బ్యాడ్‌న్యూస్. గత కొద్ది రోజుల నుండి రాష్ట్రాల్లో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్లకు హై పాథోజెనిక్ ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజాతో కోళ్లు మరణిస్తున్నాయని నిర్ధారణైంది. దాంతో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్ని ముఖ్యంగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ పొరుగు రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వమైతే కొన్ని రోజులు చికెన్ తినవద్దని హెచ్చరించింది. కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వంతో సహా తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. కొన్ని రోజుల వరకూ చికెన్ తినవద్దని సూచించింది. ఇప్పటికే ఈ వ్యాధి తెలంగాణ, ఏపీలకు వ్యాపించిందని తెలుస్తోంది. వేలాది కోళ్లు మరణిస్తున్నట్టు సమాచారం అందుతోంది. తెలంగాణ పలు జిల్లాల్లో కూడా సైతం కోళ్లు ఫ్లూ కారణంగా మరణిస్తున్నట్టు తేలింది. ఇప్పటికే శాంపిల్స్ సేకరించిన అధికారులు కోళ్ల మరణానికి ఫ్లూ కారణమని తేల్చారు. కానీ జిల్లాలో కొంతమంది పౌల్ట్రీ ఫామ్ వ్యాపారులు తన సలాబాల కోసం ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు దీంతో రాజకీయ నాయకుల కూడా చికెన్ తినవచ్చు అని చెప్తున్నారు కానీ గవర్నమెంట్ మాత్రం కొద్దిరోజులు తినవద్దని చెప్పినా కూడా రాజకీయ నాయకులను వ్యాపారులతోని జిల్లా ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. తెలంగాణ పశు సంవర్ధక శాఖ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇప్పటికే తెలంగాణ సహా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో చికెన్‌పై ఆంక్షలు విధించారు. ప్రజలకు చికెన్ తినవద్దని సూచిస్తున్నారు.

# మంత్రులకు చేపకూర, విద్యార్థులకు పస్తులా?



- విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారు
- హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం
- విద్యార్థులను గుళ్లో భోజనం తినమని చెప్పారంటూ ఆగ్రహం

తెలంగాణ మంత్రులు హెలికాప్టర్‌లో యాత్రలు చేస్తూ, చేపకూరతో విందు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్ఠకు చేరుకుందని ఆయన అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ఆరోపణలు చేశారు.మంత్రులు విందులు చేసుకుంటూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. శివరాత్రి రోజున... అన్నం వండలేదు, గుడిలో తినండంటూ నాగర్ కర్నూలు జిల్లాలోని కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు సూచించడం దారుణమని అన్నారు.ఇక్కడి ఎస్టీ హాస్టల్లో శివరాత్రి రోజునాడు 380 మంది విద్యార్థులకు గాను 200 మంది ఉన్నారని, మధ్యాహ్నం భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానంలో, రాత్రి భోజనం వీరంరామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని సిబ్బంది చెప్పారని అన్నారు

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



సిద్ధిపేట పవర్ దినపత్రిక: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్దిపేట స్వపరిపాలన దినోత్సవం సందర్బంగా స్థానిక కెసిఆర్ నగర్ డబుల్ బెదురూమ్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పుష్ప , కవిత , మమత, రూప దేవి ,విజేత, పాఠశాల హెచ్ఎం నర్సింలు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాస్ కాపీయింగ్

## జరగకుండా పరీక్షలు నిర్వహించాలి




సిద్ధిపేట పవర్ దినపత్రిక: శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు జిల్లా అధికారులతో వీడియోకాన్ నిర్వహించి మాట్లాడుతూ మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి, అధికారులను నియమించి ఎలాంటి మాస్ కాపీయింగ్ కు తావు ఇవ్వకుండా పరీక్షలను పగడ్బంధిగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, రెవిన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓలు సాధానందం, రామ్మూర్తి,చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్, విద్యుత్ శాఖ ,ఆర్టీసీ, పోస్టల్,రవాణా,ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో భారీగా హిమపాతం..



దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచు కురుస్తోంది. జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మంచు తీవ్రంగా ఉన్నది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. కనుచూపువేర శ్వేత వర్ణం అలుముకుంది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు పలు రహదారుల్ని మూసివేశారు.

# ఇంత మంచి అధికారి ఉండటం సిద్దిపేట ప్రజల అదృష్టం....




- సిద్దిపేట బైరి అంజయ్య గార్డెన్ లో జరిగిన శ్రీనివాస చారి పదవి విరమణ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు..
- ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ..
- సిద్దిపేట లో ఎంతో ప్రేమాభిమానాలు పొందిన అధికారి శ్రీనివాస చారి..
- ఏ రాష్ట్రం లో ఏ అధికారి కి ఇలాంటి అదృష్టం రాదు..
- 1994 లో ఏఈ గా సిద్దిపేట లో మొదలై.. 2024 లో ఎస్ ఈ గా రిటైర్డ్ పొందిన అధికారి శ్రీనివాస చారి..
- 30 ఏళ్ల పాటు సిద్దిపేట కు అనుబంధం ఆత్మీయత పొందిన అధికారి..
- కెసిఆర్ మాకు నేర్పిన పాఠం.. రాష్ట్రం, కేంద్రం, నిధులు తేవచ్చు..
- ఆ పని బాగా జరిగెల ప్రజలకు ఫలాలు అందేలా చూసే అధికారి తో పని చేపించుకొనే బాధ్యత ప్రజాప్రతినిధులది..
- అలాంటి పని చేసే అధికారి శ్రీనివాస చారి, మంచి గా పని చేసే అధికారిని కాపాడుకొనే బాధ్యత ప్రజాప్రతినిధులది..
- పంచాయతీ రాజ్, రెవిన్యూ, ఇరిగేషన్ ఇలా ప్రతి శాఖలో సిద్దిపేట ఎన్నో ఏళ్లుగా పని చేశారు...
- అది సిద్దిపేట ప్రజల ఆత్మీయతకు నిదర్శనం..
- ఈ సిద్దిపేట మట్టి మంచిది, ఇక్కడి ప్రజలు మంచివాళ్ళు కాబట్టి అధికారులు సిద్దిపేట ను కోరుకుంటారు..
- ప్రజలు అధికారులను కుటుంబ సభ్యులు గా ప్రేమిస్తారు, గౌరవ విస్తారు.

# విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే

విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట విపంచి కళానిలయంలో ఇక్రా ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాత కాలంలో పిల్లలు అన్నం తినకుంటే బయటకి తీసుకెళ్లి తినిపించేవారు కానీ నేడు పిల్లల చేతుల్లో మొబైల్ ఫోన్లు ఇచ్చి తినిపిస్తున్నారని అన్నారు. చేతిలో మొబైల్ ఇచ్చి నోట్ల అన్నం బుక్క పెడుతున్నారు.. దీంతో తల్లి కొడుకులు సంతోషంగా ఉంటున్నారని.. ఇలాంటి పరిస్థితులు ఉంటే రాబోయే రోజుల్లో ఎంతో ఇబ్బంది కలుగుతుందని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు కూడా చాలా అవసరమని హరీశ్‌రావు అభిప్రాయపడ్డారు. ఎంత చదివి ఉన్నత ఉద్యోగాలు ఉంటే ఏ లాభం ఆరోగ్యం బాగా లేకుంటే అని అన్నారు. ఈ రోజుల్లో 30 సంవత్సరాలు ఉన్న యువతకే ఎక్కువ శాతం గుండెపోటు లాంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం







చేశారు. గుండెపోటు వచ్చిన నిమిషంలో మనిషి చనిపోతున్నాడని అన్నారు. పాతకాలంలో 100 సంవత్సరాలు కూడా ఎలాంటి రోగాలు లేకుండా బతికారని.. కానీ ఈ కాలంలో 50 సంవత్సరాల లోపే చనిపోతున్నారని అన్నారు. దీన్నంటికీ కారణం వాకింగ్, వ్యాయామం, యోగ లాంటి లేకపోవడమే అని అభిప్రాయపడ్డారు. చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం అంతే అని హరీశ్‌రావు అన్నారు. ఆరోగ్యం మన చేతిలో నుంచి ఒక్కసారి జారిపోతే మనం ఏమి చేయలేకపోతామని తెలిపారు. ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది ఇకనైనా ప్రతిరోజు వాకింగ్, వ్యాయామం, యోగా లాంటివి చేయాలని సూచించారు. స్వచ్ఛ సిద్దిపేట కోసం మోరీలను తీసేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విధానాన్ని తీసుకొచ్చానని తెలిపారు. మంచి రోడ్లు వేసి.. ప్రతిరోజు శుద్ధి చేసిన నీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గల్లీలో మొక్కలు నాటి సంరక్షించాం ఇలా తన వంతుగా ఎంత చేయాలో ప్రజల ఆరోగ్యం కోసం అంత చేశానని అన్నారు. ఇంగ్లీష్ వచ్చిన వారు ప్రపంచంలో ఏ దేశంలో వెళ్లిన జీవిస్తారని తెలిపారు. ఉర్దూను కూడా మరిచిపోవద్దని సూచించారు. మాతృభాషను నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. నేటి కాలంలో ఉర్దూ పేపర్ చదువమంటే విద్యార్థులు చదవలేకపోతున్నారని అన్నారు. తెలుగుతోపాటు ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలో కూడా విద్యార్థులు చదువుకోవాలని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం పిల్లలను స్కూలుకు పంపిస్తారో సాయంత్రం వేళల్లో సైతం అదేవిధంగా గ్రౌండ్ కు తీసుకెళ్లి ఆటలు ఆడిపించాలని తల్లిదండ్రులకు హరీశ్‌రావు సూచించారు. పిల్లలు ఏ ఆటను ఎంచుకుంటారో ఆ ఆటను తప్పనిసరిగా ఆడించాలని అన్నారు. ఫోన్, లాప్టాప్ లాంటి వాటితో దూరంగా పెట్టి మంచి సంస్కారాన్ని నేర్పాలన్నారు.

# అవహేళన తప్ప కిషన్ రెడ్డి తెలంగాణాకు చేసిందేమీ లేదు..

## - రాష్ట్ర ప్రయోజనాల కోసమే.. నా హస్తిన ప్రయాణం

## - గాంధీభవన్ మీడియా సమావేశంలో సీఎం రేవంత్



ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలకు చిన్నచూపు చూస్తున్నారని సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, రాజకీయ కోణంలో ప్రజా ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం, చేయూత ఆశించడం ప్రజల సార్వభౌమాధికార హక్కు అని గుర్తు చేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దమ్ముంటే మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేయండి.. చూద్దాం అంటూ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విరిరారు. భాష అనేది ప్రజలు ఇష్టంతో నేర్చుకునేది మాత్రమేనని, బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. యూరోపియన్ యూనియన్ బృందం ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. ఈ సమావేశంలో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు. తెలంగాణలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్






అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదిక సమ్మిట్‌లో పాల్గొనడం ప్రారంభించామని, గత రెండు ఎడిషన్లలో తెలంగాణ రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావోస్‌లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనమని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు తమ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను అభివృద్ధి చేసుకునేందుకు భారతదేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సులను కోరారు. యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వర్గాలకు తెలంగాణను పరిచయం చేయడానికి యూరోపియన్ యూనియన్ అధ్యక్షుని సహకారం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో ప్రెసిడెంట్ సంజీవ్ పురి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.